పాండురంగ శతకము

చిన జోగిరాజు

(కవిరాజ శ్రీ మహాకవి)

2019

శ్రీపాండు
రంగ తరంగ శతకము,

కృతికర్తః- చినజోగిరాజు.

(కవిరాజు శ్రీ మహాకవి మండపాక)

2019

ప్రస్తుత చిరునామా.

M.CH JOGIRAJU. Retd Teacher.

PLOT. 278. FLAT, G2. Shiridi Nilayam. Anjaneyanagar.

MOOSAPET. (Hyderabad-18.), Ph. 040-23860456 Cell - 9347729255.

(పుస్తక రచయిత- గురించిన విషయములు. ..)

పూర్తి పేరు :- మండపాక చిన జోగిరాజు (శర్మ),

ఆర్వేల నియోగి, బాహ్మణ.

తలి దండ్రులు:- సూర్యపుకాశం - సత్యనారాయణాంబ

పుట్టిన తేది. ఊరు :- 1st. Ocober 1930

వడ్డాది.(విశాఖపట్నం జిల్లా)

చదువు -:- B.A. వరకు .

ఉద్యోగము: ఉపాధ్యాయులు (Dist- Board, RLY- School).

పదవీ విరమణ :- 30.9.1990.

భార్య పిల్లలు :- బార్య, శ్రీమతి. చిట్టికాసులు ఉభయ భాషాప్రవీణం.

4రు. కుమార్తెలు.

అభిరుచులు-- గ్రంధ పఠనం, రచనలు, విద్యాగోష్టులు .

వ్యాసంగం - - సత్సంగం సధ్గోష్ఠి, అత్మయోగం. -

ఆటలు చతురంగము. కబడ్డి.

రంగ తరంగశతకము.

క. శ్రీధర మాధవ కృష్ణా!
ఆధారుడ జగతి జీవ్న అనుపమ లీలా;
సాధారణ మానవుడన
రాధారమణీయ గాన రమ్యతరంగా.

క. శ్రీ రంగరంగరంగా
కారణభూతుండ వాది కమలోద్భవయో!
ధీరణనీతిజ్ఞ విభవ
భారతత త్వార్థ ధర్మ పరమార్థ నిధీ.

క. శ్రీరంగశాయి కావే
రీరమణీయ జల నిమజ్ఞ రేయింబవలున్
క్షీరాబ్ధిశయన రంగా
ధీ రమణుల మనసి జాత్మ దీప్తి తరంగా!

క. రంగా రంగా యనుటది
పొంగారెడు భక్తి భావ్న పొలతులయాటల్
అంగాంగ్న సమయ భంగుర
సింగారమొలికించు నేత్ర చైద తరంగా!

క. మధురాధర చుంబ్నరుచుల

సుధ లొలికించ్నదు వేణు సురుచిర నాదం
బధిరమనమ్ములజూరుచుం
మధుర మ్మౌ భక్తి బావ్న మామకు గురియున్.

క. రాధారమణీయ మధుర
బాధలు సైరింప రావు. పండరిరంగా?
ఆధమ్మిల్లము నంటుచు
శోధింపవే ముందు వెనుక సుదతీలోలా!

క. పండరి నాథా!రంగా!
దండాడుచు భక్త జనుల దయగనువాడా!
యెండకు వానకు కదలక
ఉండుదు పండరి పురమున,ఉద్భవ రంగా!

క రంగ ని గొలిచెడు వారలు
పొంగారుచునుండ్రు జగతి పొంగులు వారన్
దొంగవుగోపికల మనసు
రంగింపవె, రాస లీల, రమణీయగుణా!

క. అంగనపదియా ర్వేల్ప్ని
స్సంగుడ, అంగాంగ్నడుము, సమయాసమయా
భంగింపుల దేల్తు వతివ

శృంగారమనోజ్ఞ హేల సుంద్రతరంగా

క శృంగారము నీ దేరా
అంగనలాగోప బాల లాడిన దాట్లా
రంగేళికేళి సల్పుదు
దొంగాటల దీప్తినొసగు దొరవౌ రంగా!

క. ఎంగిలియనకును కుడుతువు
పొంగించుకు దూడ తోడ పొదుగుల దూరిన్
ముంగిళ్ళలో, గోప్యనితల
భంగించుచు,రతుల దేల భక్తి తరంగా!

క. రంగా రంగా యనరే
రంగని గని భక్త జనము రమ్యత నెంతో
వెంగళులా భక్త జనము
రంగా!వైభవతరంగ, రాజీవాక్షా!

క. రంగడు దొంగని యాదవ
అంగనలు యశోద తోడ అనుట య కాదే?
రంగడు కృష్ణుడు ఒకడే
దొంగిలె మామానసములు దోచెనుగాదే?

క రంగని కోరి భజింపరె

రంగా రంగాయని మదిరాత్రింబవళున్
ఆంగనలా రంగని గని
శృంగారమనోజ్ఞ హేల చంచల నేత్రున్

క. భావాతీతా!రంగా!
కావేరీ నీళ్ళ నడుము కానగరావౌ!
కావం భక్తుల మమ్ములం.
నీ వంకకు జేర్చుకొనుమ నీరజనయనా!

క. కావేరీ జల చరములు
ఆవేదన తోడ వెదుక అగుపడ నౌ న్నా
భావమ్మున దయతోడను
తాపలు పై కొలువు దీరు తాత్స్థ్యత రంగా!

క. ఎండా వానలు కురియుచు
పండిం తుదపంట ధనము పండరినాథా
అండాండ పిండ కడిమల
పండింతువు తల్లికడుపుపాపల పంటన్

క. దొంగవు కావా రంగా!
దొంగిలి తివి పాలు వెన్న తొయ్యలి యిండ్లన్
కొంగులదూరుచు భామల
భంగింపవె ఆట లనుచు భళిరారంగా!

క. రంగడు కృష్ణుడు ఒకడే
దొంగలలో పెద్ద దొంగ తొయ్యలి మనమున్
దొంగిలి నాఢవు కావా?
సింగారములొలుకబోయ చెలులలరంగా

క. శ్రీరంగ రంగ రంగా
నారీ పదియారువేల నాయక రంగా
బార్యాష్టకరంగా, కా
వేరీ తీర్థాభిషిక్త, విభవ తరంగా!

క రంగా కరుణా సింధో
పొంగారెడు భక్తవరద పురుషోత్తమయోఃు
అంగాంగ్నరతుల శోభన
శృంగార సమయ,మృదుల సోబిత రంగా!

క. ఆరని భక్తి సమర్పిత
ధీరమణుల లాస్యగీత తేజోకృతులున్
పారాయణ, ముక్తినొసగు,
భూ,రమణియు సంతసించు పురుషత రంగా.

క. ఎవుని గొల్తును రంగా
సామాన్యమె నీదు మహిమ సరసిజానేత్రా
ధీమాయాదవకుల భవ
భామా ఆయదుకు లాంగ్న భవ్యతరంగా

క. మాయా విలసన తేజో
మాయామహనీయ లీల మాధవ కృష్ణా
మాయాంత్కొ నీదు మహిమ
సాయుజ్యాలె తెలియగలరు సద్గుణరంగా,

క. కరుణామయ, భవ భయ హర
కరుణాంబుధి భక్త కోటి కార్యాచరణా!
తరుణోపాయము నీవే
హరిహర శ్రీ పాండురంగ ఆత్మానందా!
క. ఆ తల్లి సక్కుబాయల
రా-తిరగరి పిండి విసరి రక్షిస్తివయా
చేతో మోదాత్మ వగుచు
నీతోనే యేక మవుచు నిశ్చల తొందన్.
క. కొలిచిన వారలకెయ్యెడ
పిలిచిన పలుకంగ నౌదు విలసన రంగా!
తలచిన భక్తుల మదిలో
విలసనగా దింతు వౌర విజ్ఞత రంగా!

క. రంగా!రంగా భావహర,
పొంగారు తరంగ గంగ పూజితరంగా
అంగాంగ రంగరింపుల
రంగేళీ రాస క్రీడ రమ్యతరంగా,

క. అంగన అంగనమధ్య, త
రంగిత భావాంత రంగ రాస క్రీడా
భంగుర రసమయ లోలా
అంగనలా భక్తిరతులు ఆత్మన రంగా.

క. నీ తోడిడేలోకమనుచు.

చేతో మోదమ్ము గూర్చ్చు చెలగుచు దివిజుల్
చేతల నాటలనొకటిగ
యేతెంచిరి భువికి మరల యేకతరంగా.

క. రాగములొలికెడు భామలు

ఆగరు నిను ముట్టకుండ హాస్యలు రంగా!

మూగరె నీ భక్తిరతులు

సాగిలబడి అంగరంగ శయ్యల రంగా!

క ఆకలి దప్పిక లెరుగరు

సాకల్యము నీవెనంచు సరసత రంగా!
యేకమునై సమభావన
కాకుందువె! గోపిగోప కామివి రంగా!

క. వీడరు నిను యదునందన
ఆడుడు పాడుడువు యాదవాంగన గూడిన్
యేడున్నను భక్తి పరత
కూడుందువు వారి మధ్య గోముగ రంగా!

క. రంగడు రాముడు కృష్ణుడు
లింగడు నాబరగు దేవులెందరొ గనుమా
అంగీకృత సదయ గుణులు
యింగితులై సృష్టి ధర్మ మీడే ర్తిలలోన్,

క. రంగా! రంగా! యనరే
రంగని దలబుచును మదిని రంగని భక్తుల్
రంగడు గాన విలోలుడు
రంగడు భక్తులదయాంతరంగడు-కరుణన్

క. పండరి నాథా విఠలా!
ఉండుదు భక్తాగ్రగణ్యహృదయాంత్రంగా!

కొండలరాయా! విఠలా!

దండగ నిను గొల్వనట్టి దారిద్ర్యభవున్

క. విఠలా! విఠలాయని నిన్
పఠనోద్ధతి పల్కనైన పటుతరయుక్తిన్

ఝిలమ్మో తప నిష్ఠుల
హఠ యోగ దయాంతరంగ ఆత్మనరంగా!·

క. రంగా పండరినాధా!
శృంగారతరంగి తాంగ సుందరరూపా
భంగింపవె భక్తిరతుల
అంగనలా స్త్రీ జనముల అభయత రంగా!

క. భామిని భక్తిమ గొలిచిన
కామ నియుక్తతను వార్ని kbనుగొన రావే!
ఆమని కానౌ జన్మము

కామోధృత అంగరంగ ఘనతర రంగా!

క. కాముని కదలవి యెన్నో
ఆమనిగా వినగ నుంట అహ్లోదితువౌ!
యేమని పల్కుదురంగా

కామిత పాండురంగ కల్యాణ్ప్రదువౌ!

క. రంగిత అంగన సురతా
లింగన సమయాంతరంగ లీలా నందా
అంగన దొంగా లింగన
శృంగారమనోజ్ఞ లీల సుదతోలోలా!

క. శ్రీరంగ! రంగరంగా!
కారణ భూత్కోటి రక్ష కార్యాచరణా
మీరా భక్త్యను రక్తా
సారంగా శ్రీధరుండ సంస్తవనీయా!

5. రంగని భక్తి విశేషత భక్తివిశేష
రంగములందేలకున్న రమ్యత గలదే
యింగిత పరులై మసలక
వెంగళు లవరే జనములు వేదతరంగా!

క. రంగా కావేరీ, ఉ
త్తుంగ తరంగిత మనోజ్ఞ తొయ్యలి నయనా!
భృగీకృత రాగ విభవ
సంగీతరసాంగ రంగ సరసిజనయనా!

క. మాధవ రంగడు, జననుతు

మాధవ లింగడును సములు మాయాద్యుతులర్
ఆధారులు యీసృష్టికి
సాధారణ నామ రూప సంస్థవనీయుల్

క. నిను నమ్మిన సహృదయులు
అనుమాన మెరుంగనటి అనుసరణీయుల్
అనురక్తత రంగా యన
కను గొందువు వార్ల దిక్క కల్యాణంగా!

క. అన్నెము పున్నెము యెరుగక
నిన్నమ్మిన వారి పట్ల నీ దగు భక్తిన్

యెన్నడు విడువవు వారల
మన్నింత్వు దయాంతరంగ మహదానందా|

క. విధి, రంగానీ తోడుత
అదివసియైచెలగుచుండు ఆంతర్యము నీ
అధికారము మాయా కలి
అధిరోహణ నీదు లీల అవదో రంగా!

క. జయదేవ తుకారాములు
నయవిదులౌదు నీదు భక్తి నాయనువారన్
దయ గొను దెప్పుడు వారల

జయ విజయ దయాంతరంగ జగదేకవిభో

క. అమలిన నీ భక్తి పరుల
సమయా సమయజ్ఞల లీల సద్గుణ శీలా!
విమలాఢ్యుని శిష్యాఃకమనీయమ మనోజ్ఞ్ వౌదు కరుణ తరంగా!

క. దయగొనుదెప్పుడు మమ్ములనయవిదమౌ భక్తి పరత నరవానరయౌ
గయబ్రోచిన మహనీయా
జయశీలుడ రామభక్త జయ కర హనుమా!

క. రంగని భక్తితొ పండరి
అంగనలను రక్తి తోడ అనరే రంగా
రంగా యని ముక్తి పరత
ఒం గుచు తమశక్తి కొలది ఒప్పుగ గుడిలో,

క. రక్తిం దనరెడుజనములు
శక్తిం దమయుక్తి పరత శమదమసక్తుల్
భక్తిం ముదమలరంగా
ముక్తి పధాంబుధి ని దేలు మోక్ష తరంగా.

క. అంతా నీవే యీజగ
మంతా, నీలోన నుండు మహదానందా

ఎంతో మర్మజ్ఞుడ, గో
రంతయు నిన్నెరుగలేరు అద్భుతరంగా

క. శ్రీరంగ రంగరంగా

నీరజ నయనాంతరంగ నిస్సంగ విభో

చేరంజును వారుంగన
తారాధ్యతి అందుకొనెడు తన్మయ రంగా.

క. అపురూప మోహనాంగా
వివినముని గణాశ్రయుండ! విద్యత్రంగా.

ఉపమాన రహిత రంగా

జపతపహృదయాంతరంగ జగదోద్ధారా!

3. పుండరిక ముని తపోవిది
పండరిపుర మనుచునొప్పె బాసుర దీప్తిన్
పండరి రంగని పూజల
పండరి పుర స్త్రీపురుషులు భవభయరహితుల్.

క. రంగని మనముల దలచుచు

రంగా! రంగా! యనుచును రాత్రింబవళుల్

శృంగారవిష్ణుచరితలు
రంగించుకు పరవశించ్రు రాజిత కీర్తుల్.

క. హే! పుండరి పురి. నాధా!

కాపాడవె యెల్ల లోక కళ్యాణ గుణా
యేపాపి యైన గానీ
నీపాదములంటినంత నిజము తరించున్

క. శ్రీరంగని పదభక్తులు

కారో మహితాంతరంగ్లు కావేరి తటిన్.

పారంగుణ భక్తి పరులు
ధీరమణులు శాంత చిత్లు దీప్తిత కీర్తుల్.

క. కారే భక్తులు ముక్తులు
సార మతుల్ విరహితాంగ్న సహ్నిత తపనుల్
ధీరశిఖామణి గుణుల్

శ్రీ రంగ పదాబ్జభృంగ చిన్మయశీలుర్.

తే రంగ రంగా యనింభక్తి సంగతింప

నిగమశర్మను గాపాడ నీవ కావె
నిగమశర్మక్కనుంగూడ నియతపాలు
పాండురంగడు భక్తుల ప్రాణ రక్ష,

తే. భావ మందున నినుగొల్వ పరమపావ్న
పార మార్థిక చింతనం బరగనవని
హీన కుల జాతునైన మహిసమభావ్న

చేర్చుకొందువు నీలోన చిద్విలాస,

క. భ్రష్టైన యోగ విప్రుని
కృష్ణుడు, నిగమాంగశర్మ కృష్ణాయన
కష్టములన్నియు నీదగు
దృష్టిం బరిమార్చితీవు కృష్ణా! రంగా!

క. రంగని భక్తికి లోనయి

శృంగారరసోదయాంతరంగమనీషుల్
చెంగట గూర్చుకు భక్తుల
ముంగిట సమయానురక్తి మోదితులవరే.

క. భక్తికి ముక్తికి రంగడె
శక్తిం యుక్తిం దనరుచు సమయోచితులై
రక్తం పరవశ కామ, ని
యుక్తులు సాయుజ్యపరత యుద్ధతులవరే,

క. గత జన్మల పూజా ఫలి

సతతము ఆరంగ నాథు సతి తా నను చున్
మతిమంతత భక్తిరతుల

అతులితభక్త్యానురక్త ఆండాళ్గాదే.

క. రంగా! రంగా! యనుచును
శృంగారతనూ విలసన సుందరి ఆండాళ్
రంగైన పూతరంగిత
రంగిత ముంగురులతోడ రసమయిగాదే.

క. శ్రీరంగని మీదే తన
భారంబంతయును నించి పరవశి యగుచున్
సారంగతనూ విలసిత
ఆరంగని హృదయరంగి అండాళ్ గాదే.

క. సత్యము తన భర్త యనుచు
నిత్యము ఆరంగనాథు నియతోద్ధతిమై
భక్త్యను రక్తుల గొల్వదె
ప్రత్యణువూ నీవెనంచు పరచింత నినున్,

క. ఎంగిలియనకను రంగా
ముంగురు సమ్మిళిత పూల మోహన రంగా
అంగన ఆయాండాళ్నీ
శృంగారరసాంత రంగి శోభన రంగా.

క. రంగా నీకై యెన్నో.

సింగారములోలుక బోస్కు సిత శీతలయా
రంగేళి సహృద,గోదా
రంగా, సుమనోహరాంగి రమ్యతరంగా.

క. అమృత హృదయారంగా
విష్ణుహృదయ దయాంతరంగ వేద తరంగా,
సుహృద్భాషల భూషిత.

సహృదయులగు గుణామగణ్య సత్కృప దయితా.

క. రంగడు వైష్ణవ రంగడు

రంగారు మనోజ్ఞ భృంగ రమణీ లోలా
సంగీత రసాస్వాదన
దొంగా టల రక్తి భక్తి దోహదరంగా

క. తులసీ మాలాలంకృత

అలవోకల అంగ రంగ ఆత్మన రంగా
కులదైవమ వైష్ణవ తతి
విలసన మౌ రక్తి భక్తి విహ్వల హృదయా!

క దానవ రాక్షస గుణహర
మానవ హృదయాంతరంగ మహనీయగుణా
జ్ఞానత నోద్ధతి వనితల

మానస గోచరపవిత్ర మాధవ కృష్ణా!

క. పొంగలి పులిహోర, వడా

సంగటి, దద్ధోజ నాది సాంబారుప్మా
ఎంగిలి పారని వంటలు.

ముంగిట నీ తినగ యెన్నో మోధిత రంగా

క. భక్తులు యిడు పాయస, రస

ముక్తాఫల హార్నివేద్న, మోదిత రంగా
రక్తితొ భుజియింతు వనుట
యుక్తముభక్తజన వేద్య ఉద్ధరితాత్మా

క. గోదా పాసురదీప్తికి

ఆదేవతలే మురిసిరి ఆత్మను రంగా
వాదెందుకు రసలోలా
సాదింతు వ గోప్యనితల సద్గుణశీలా,

క. రంగా! భవాని గంగమ

రంగింపదె తనయ నీదు రసమయ తెంతో
శృంగారరసాంగ్న శివుని
భంగింపదె పరవసింప భక్తిత రంగా

3. అష్టమగర్భమయోద్భవ
సృష్టంతయు నీవ కాదె. సుదతీ లోలా

అష్టమనీషా రాణుల
పుష్టిం దనియిందు వౌర పురుషోత్తమయో

క. మాయా పూతన జంపితి

దాయాదుల తగవు దీర్ప ధర్మడ వీవే

మాయోపాయా వర్తన
ధీయుతువౌ పాండురంగ! దీనశరణ్యా

క. ముల్లోకుడ నీదు మహిమ

యెల్లరు కొనియాడ నవుట యేమన గలమా
చల్లని చూపుల రంగా!
కల్లా కపటములు లేని కరుణా మయి వౌ

క. అమ్మవు అయ్యవు నీ వే
యమ్మహి సర్వాత్మయుండ యిహపర సాధ్నా
ఉమ్మడి గోపాంగ్నధవుడ
సమ్మద పురుషాంగ రంగ సంస్థవ రంగా

క. భూతాత్మా! పావన గుణ!
చేతోమోదమ్ము గూర్ప చేత్తివి సృష్టిన్
ఆతోవనె కలి జాతా

దృతి నెంతో మాయ కలిత దుస్తతరంగా.

క. రంగడు మనలో నున్నా
దొంగడు ఆనందితాత్మ తోయజనేత్రా
లింగని పరమార్థత యీ
జంగము సర్వేశ్వరుండ జగదోద్ధారా

క. అణగారిన తను బద్ధత
మిణుకుగ మిగిలుండు అత్మమీదలలోనన్
చణకుచు పై కెగయు మరల
రణరంగని బుద్ధి బలిమి రమ్యత రంగా,

క. రంగడు మంగాపతి యును
పొంగారెడు కరుణాంతరంగు పోడిమికెక్కన్
కంగారున దలచితి మదిని
మంగా పతి ఏడు కొండ్ల మాధవరంగా.

క. పండరి రంగా కృష్ణా
కుండలలో నున్నపాలు గుటగులు త్రాగిన్
గండత, కోడండ్ర కనుల
నిండా కారంగనీరు, నేర్పడ జేస్వా.

3. ఆమ్మా యశోద గోకుల
కొమ్మల మాటలను వినుచు కోపింపనదే.

అమ్మా గోపాంగ్నలలా
ముమ్మార్ముద్దిడి కుడుపరె మోహన కృష్ణున్

క. శ్రీరంగ రంగనాధా
భూరవం గోదావనితగ భువినీ పూజా
ఆరాధితయై తరలదె
నారాయణి రంగ రంగి నాధా యనుచున్

క. శ్రీ రంగడు తన భక్తుల
భారము తనదే ననుచును పరిపరియనడే
ఆరామశరణ్య జనుల
ధీరమణా దీప్తి గొనవె దీనశరణ్యా!

క. రంగా భక్తతుకార్ముని
భంగురములు రక్తిగొనవె పండరిరంగా
రంగా భక్తి తరంగా
జంగమ శ్రీ దత్తసాయి జగగోద్ధారా.

క. రంగా కల్యాణ్రంగా
అంగనలా గోప బాల లనుసరణీయా
లింగనదృతులై మురియరే

రంగడె మాధవుడు నంచు - రమ్య తరంగా

క. రంగనియతార్లీభువి
రంగింపదె రక్త ముక్తి రాక్షసునైనన్.

భంగించుచు ఉద్ధుర తర
సంగర అభయాంత రంగ సత్కృపరంగా

క. నారాయణండే రంగడు
చేరంజనం భక్తిరతుల చేకొని బ్రోవన్

వేరెవ్వరు లేరన సరి

కారణ సుజనాంతరంగ! కావేట్రంగా

క. అవతార పురుష రంగా!

భవసాగర మీదు లాడ పాప విదగ్ధా
అవసాన సమయ యజ్ఞత
భవితవ్యాల గాచుదేవ, భక్తి తరంగా!

క. వరదాభయ దక్షకుడా

నెరవేర్తువు కామ మోక్ష నియతోద్ధారా
నిరతాదర. దరహాసా

సరసిజ నేత్రాంతరంగ సంభవ లీలా.

క. అనవరతము నినుగొల్తును

వినయ వినిమితాంగ రాగ విభవోజ్వలువై
ఘనతర శుద్ధాంత రమణి
మనసిజ మహిమాంతరంగ! మన్మథ రంగా

క. నేనీ భక్తి తరంగిత
ధీను తరచనానురక్తి తిరమతి వ్రాస్తిన్

నా నేర్చినశక్తి కొలది
మానుగ దరిజేర్చుకొనుమ మాధవకృష్ణా.

క. రంగనికే అంకిత మిది

అంగీకృత రంగ రంగ ఆత్మను రంగా
గంగాతరంగ బాసుర
శృంగారమనోజ్ఞ భావ చిన్మయ రూపా!,

ఇతర రచనలు:-

1. "సుద్ధ సర్వతేజ సూర్యదేవ - సూర్యస్తుతి.

2. "శ్రీవేంకట రమణా - శతనము (కందపద్యములు)

3. కంద రామాయణము (కంద పద్యాలు ఉత్తరరామాయతో సహా -7 కాండలు)

4. భువనవిజయం` (7 ఆంకముల పద్య నాటకం)

5. కళ్యాణ వెంకటేశ్వర (శతకము)

6. .ఆంధ్రమహాభారతము- (18 పర్వాల 12000 పద్య గ్రంథము)

7.శ్రీకృష్ణ లీలా తరంగిణి (

8. ఉత్తర హరివంశము (మహా భాగవత, పూర్వా ఉత్తరార్ధములు)

9. కుమార సంభవము.పద్య గ్రంధము.

10. "రాఘవ పాండవీయము"నకు - రామాయణార్థము భారతార్థము.

11. మాతాసరస్వతి స్తుతి. (పద్యాలు)

12 . STILL ALIVE. (A Immortal.)

13.కాశీస్తవం- (పద్యరచన)

14.కాళీ-కరోన, ప్రహసనం" - పద్యరచన.

15. ఆశువుగా పల్కిన పద్యాలు.

16. సమస్యాపూరణ పద్యములు,

రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టినిస్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
పుట్టిన తేది : 01 – 10 – 1930
ఉద్యోగము : టీచర్
అభిరుచులు : గ్రంధ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు
బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్తుతి (నక్షత్రమాల)
వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)
కళ్యాణ వెంకటేశ (గీత శతకము)
భువనవిజయము (పద్య నాటకము)
రామాయణము (కంద పద్య కావ్యము)
శ్రీమదాంధ్ర మహాభారతము (చంపూ కావ్యము)
శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంధము)
ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంధము)
భగవద్గీత (పద్య గ్రంధము)
కుమార సంభవము (పద్య కావ్యము)
రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)
జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)
కాళీస్తవము (పద్యములు)
ఉపనిషద్సారము
కరోనా ప్రహసనము
ఆత్మ ప్రబోధము
దుర్గా స్తుతి